## క్లుప్తంగా

### మంత్రి తలసానికి శుభాకాంక్షలు



మంత్రి తలసానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందకిశోర్ వ్యాస్

అబిడ్స్: మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు గోషామహల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నందకిశోర్‌వ్యాస్ పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి పథంలో నంబర్-1 స్థాయికి చేరిందన్నారు.

### సంక్రాంతి సాహిత్య సాంస్కృతిక పోటీలకు ఆహ్వానం

నాంపల్లి: విభిన్న రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారి నుంచి సంక్రాంతి సాహిత్య సాంస్కృతిక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సర్వేజనాః సుఖినోభవంతు సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఎస్.ఎస్. నారాయణ మాస్టారు ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యం (సంక్రాంతి కవితలు, కథలు), సంగీతం, నృత్యం, వాయిద్య సహకారం, మిమిక్రీ, మ్యాజిక్, ఏకపాత్రాభినయం, కరాటే, కుంగ్‌ఫూలో ఎంపిక ఉంటుందని తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటలకు బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్‌లో ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 5వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్: 96523 47207.

### కరెంటు ఉండని ప్రాంతాలు

చార్మినార్: మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చార్మినార్ సీబీడీ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. హుడా కాలనీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రామా టాకీస్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, అన్సారీ రోడ్డు పరిధిలో ఉదయం 11.30 నుంచి 1 గంట వరకు, కమేలా ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఎస్ఎంగూడ ఓహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఎస్సార్టీ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

### సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా విజయ్ కిషోర్



విజయ్ కిషోర్‌ను సన్మానిస్తూ..

గోల్కొండ: సబ్జిమండి గంగపుత్ర సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఎన్నికల్లో ఆనందేశీ విజయ్ కిషోర్ నూతన అధ్యక్షుడిగా 2023-24 సంవత్సరానికి ఎన్నికయ్యారు. ఎన్నికల కమిటీ చైర్మన్ జి.నిరంజన్ బాబు, గూడుమని సదానంద్, మురారి రాంబాబు పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. నూతనంగా ఎన్నికైన విజయ్ కిషోర్ మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని అన్నారు. అనంతరం సంఘం సభ్యులు ఆయనను సన్మానించారు. మాజీ అధ్యక్షులు గూడుమని అశోక్ కుమార్, కట్ట రాజయ్య, గూజబోయిన శివరత్నం, కట్ట శివరాజ్ తదితరులున్నారు.

### ఘనంగా ధ్వజస్తంభ సుముహూర్త పూజ



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని ఇందిరానగర్ బస్తీలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ సుముహూర్త పూజలు ఘనంగా జరిగాయి. ఎంతో పురాతనమైన ఈ ఆలయంలో టెక్‌వేవ్ సీఈవో దామోదర్‌రావు, వనజాదేవి దంపతులు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు ముందుకు వచ్చారని ఆలయ ప్రధాన అర్చకులు కిరణ్ కుమారాచార్యులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి ధ్వజస్తంభం ఏర్పాటుకు పూజలు చేయడం శుభపరిణామన్నారు. ధ్వజస్తంభ పూజల సందర్భంగా భక్తులు, బస్తీవాసులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్చకులు శేషశైలాచార్యులు, ఆలయ ధర్మకర్త బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ మహోత్సవం





మంత్రి తలసానికి బొకే అందజేస్తున్న టీఆర్ఎస్ అడ్‌హక్ కమిటీ సభ్యుడు శేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ బోయిని దర్శన్



చిన్నారులతో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావూరి వెంకటేష్, నరహరి, మంతటి నర్సింలు



మంత్రి తలసానిని సన్మానిస్తున్న గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్

జియాగూడ: వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియాగూడ రంగనాథ స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజామున 2 గంటల నుంచే భక్తులు బారులు తీరారు. 5 గంటలకు ఉత్తర ద్వారం నుంచి భక్తులు రంగనాథస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ముఖద్వారం నుంచి జయవిజయ దర్శనం, ఉత్తర ద్వారం నుంచి గరుడ వాహనంపై వైకుంఠవాసుడి దివ్య దర్శన భాగ్యం కలిగింది. ఆలయ ప్రాంగణంలో వైకుంఠాన్ని పోలిన మేఘాల అలంకరణలో మహావిష్ణువు విశ్వరూప దర్శనం, రంగనాథుడికి 56 రకాల మహాప్రసాదం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకున్న భక్తులు పరవశించిపోయారు.

**చాంద్రాయణగుట్టలో..**

చాంద్రాయణగుట్ట: వైకుంఠ ఏకాదశి సందర్భంగా చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. రక్షాపురం శివాలయం, పూల్‌బాగ్ వేంకటేశ్వర స్వామి దేవాలయం, చాంద్రాయణగుట్ట చెన్నకేశవ స్వామి ఆలయం, వట్టెపల్లి లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఈవో శ్రీనివాస్, ఇన్‌చార్జి పార్థసారథి ఏర్పాట్లు చేశారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో చైర్మన్ సంతోషిరాణి, టీఆర్ఎస్ నాయకులు జుర్కీ రాజేందర్, పి.శ్రీనివాస్ గౌడ్ తదితరులు పూజలు నిర్వహించారు.

**సంతోష్‌నగర్‌లో..**

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్‌లోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. పూజారి నల్లదీగల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్య పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు నర్సింగ్‌రావు, నంగునూరి చంద్రశేఖర్, కమిటీ చైర్మన్ కె.యుగేందర్ రెడ్డి, ఆలయ ఈవో కె.జయంతి ఉన్నారు.

**చార్మినార్ చౌక్ మైదాన్‌ఖాన్‌లో..**

చార్మినార్: ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని చార్మినార్ చౌక్ మైదాన్‌ఖాన్‌లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్య, ప్రముఖ సినీనటి విజయశాంతి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, దక్షిణ మండలం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, గౌలిపురా కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల లక్ష్మణ్ హాజరై పూజలు నిర్వహించారు.

**కోదండ రామాలయంలో..**

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని కోదండ రామాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్, డివిజన్ కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మీలు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త కొంపల్లి భరద్వాజ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.వెంకటేశ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్

**త్రివేణి సంఘంలో..**

లంగర్‌హౌజ్: ముక్కోటి ఏకాదశి వేడుకలు త్రివేణి సంఘంలో వైభవంగా కొనసాగాయి. లంగర్‌హౌజ్ వద్ద వెలిసిన చారిత్రాత్మక మఠ దేవాలయం జానకి సమేత వీర వెంకట విజయ రాఘవస్వామి ఆలయంలో పీఠాధిపతి 1008 రాహుల్ దాస్ బాబా పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం నుంచి శ్రీనివాసుడు, సీతారాములను భక్తులు దర్శించుకున్నారు.

**భక్తులతో కిటకిట**

గోల్కొండ: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి. టోలిచౌకి వేంకటేశ్వర ఆలయంలో పూజారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. కార్వాన్ రాంసింగ్‌పురాలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. షేక్‌పేట్ సీతానగర్‌లోని సీతారామాలయంతో పాటు ఇతర ఆలయాలలో వైకుంఠ ఏకాదశి పూజలు కొనసాగాయి. ఆయా ఆలయాల్లో భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.



పూజల్లో బీఆర్ఎస్ నాయకులు మెట్టు వెంకటేష్, ఆర్ఎస్ఎస్ నాయకులు మహేష్ తివారీ



జియాగూడ రంగనాథ ఆలయం వద్ద లడ్డు ప్రసాదం పంపిణీ చేస్తున్న భారతి సిమెంట్ టీమ్



స్వామి వారి పూజల్లో ఎమ్మెల్యే రాజాసింగ్



రక్షాపురంలో పల్లకి సేవలో..



చాంద్రాయణగుట్టలో పూజల్లో జుర్కీ రాజేందర్



సంతోష్‌నగర్‌లో దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్య



గౌలిపురా కోదండ రామాలయంలో ఆలె భాస్కర్‌రాజ్, కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మీ



పూజల్లో పోలీసులు



పూజల్లో పూజారి



పూజల్లో దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్య తదితరులు

## జలమండలి సిబ్బంది సేవలు వెలకట్టలేనివి



జలమండలి ఎండీ దానకిషోర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మేవా అధ్యక్షుడు ఖాజా జౌహర్ అలీ

గోల్కొండ: జలమండలి సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ అన్నారు. జలమండలి మైనార్టీస్ ఎంప్లాయి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజా జౌహర్ అలీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సోమవారం దానకిషోర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ పదాధికారులు తదితరులున్నారు.

## మల్లన్న స్వామి కల్యాణానికి ఆహ్వానం

చార్మినార్: కరణ్‌బాగ్‌లోని మల్లన్న స్వామి ఆలయంలో 12వ తేదీన నిర్వహించే మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ సోమవారం నిర్వాహకులు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌ను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తెలంగాణ యాదవ్ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శివ యాదవ్, తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ పద్మచారి, మహేశ్ కుమార్, నర్సిరెడ్డి, కొండ అరవింద్ కుమార్, శ్రీనివాస్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



వినోద్‌కు ఆహ్వానం అందజేస్తున్న నిర్వాహకులు

## శ్రీనివాసాచార్య గొప్ప మానవతావాది

గన్‌ఫౌండ్రీ: కవి సామ్రాట్ తిరుమల శ్రీనివాసాచారి గొప్ప మానవతావాది అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ.రమణాచారి అన్నారు. రవీంద్రభారతిలో రసమయి సంస్థ ఆధ్వర్యంలో తిరుమల శ్రీనివాసాచార్య 85వ జన్మదినాన్ని పురస్కరించుకుని గురుపథం లఘుచిత్రాన్ని సోమవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవి శ్రీనివాసాచార్య సేవలు ఎనలేనివని, యువకవులను ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఆచార్య చెన్నకేశవరెడ్డి, టీవీ నిర్మాత నాగబాల సురేష్‌కుమార్, యువభారతి వ్యవస్థాపకులు విశ్వనాథం, రసమయి సంస్థ అధ్యక్షులు ఎంకే.రాము తదితరులు పాల్గొన్నారు.



లఘుచిత్రాన్ని ఆవిష్కరిస్తున్న కేవీ.రమణాచారి తదితరులు

## కేంద్ర సంఘం నేతలకు సత్కారం

నాంపల్లి: హైదరాబాద్ టీఎన్జీఓ డీఈఓ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కెఆర్.రాజ్‌కుమార్, భాస్కర్ సోమవారం కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామిళ్ల రాజేందర్, రాయకంటి ప్రతాప్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా నేతలు ఉమర్‌ఖాన్, ఖాలెద్ తదితరులు పాల్గొన్నారు.



### శుభాకాంక్షలు



శ్రీనివాసులురెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోగుల ప్రసాద్

నాంపల్లి: తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాల్గవ తరగతి ఉద్యోగుల హౌసింగ్ బోర్డు సొసైటీ చైర్మన్ పోగుల ప్రసాద్ సోమవారం వాణిజ్య పన్నుల శాఖ రూరల్ డివిజన్ సంయుక్త కమిషనర్ శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ కార్యదర్శి పురం కన్నయ్య, నేత సుదర్శన్‌గౌడ్, గోదా శంకర్ పాల్గొన్నారు.

### కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస వ్రతధర్ చిన్నజీయర్‌స్వామి

నాంపల్లి: బంగారు ముత్యాలమ్మ దేవాలయం కేలండర్‌ను సోమవారం బజార్‌ఘాట్‌లోని అమ్మవారి ఆలయంలో సీతారామ్‌బాగ్ జగన్నాథ మఠం శ్రీనివాస వ్రతధర్ చిన్నజీయర్ స్వామిజీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జట్టి గోపాల్, వైస్ చైర్మన్ కె.మహేందర్, అధ్యక్షుడు రమేష్ జైస్వాల్, ప్రధాన కార్యదర్శి గిరిధర్, కోశాధికారి లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

### చిన్నారుల సందడి

విజయనగర్‌కాలనీ: కొత్త సంవత్సరంలో ఉన్నత లక్ష్యాల దిశగా విద్యార్థులు సాగాలని రవీంద్రభారతి విద్యాసంస్థల మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియామనీష్ అన్నారు. విజయనగర్‌కాలని బ్రాంచ్ రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం విద్యార్థులు న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ నూరీన్ ఫాతిమా, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



### మంత్రిని కలిసిన అయ్యప్ప స్వాములు

అబిడ్స్: హిందూ దేవుళ్లను, అయ్యప్పస్వామిని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీయాక్ట్ నమోదు చేయాలని రాష్ట్ర అయ్యప్ప ఐక్యవేదిక ప్రతినిధులు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు ముక్క కృష్ణగుప్తా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. బైరి నరేష్‌తో పాటు అతడి అనుచరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర ఐక్యవేదిక ప్రతినిధులు

### అభినందనలు



గోల్కొండ: స్థానికంగా శాంతిభద్రతలు కాపాడటంలో పీస్ అండ్ మైత్రి కమిటీల పాత్ర కీలకమని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అన్నారు. గోల్కొండ పీస్ అండ్ మైత్రి కమిటీ అధ్యక్షుడు ఎస్.రాజువస్తాద్ సోమవారం డీజీపీని కలిశారు. నూతన సంవత్సరం, డీజీపీగా డీజీపీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందించారు.



### శుభాకాంక్షలు

నాంపల్లి: టీఎన్జీఓ డీఈఓ యూనిట్ అధ్యక్షుడు కేఆర్.రాజ్‌కుమార్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎం హుస్సేన్‌ను గృహకల్ప భవన్ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నేతలు విక్రమ్‌కుమార్, ఉమర్ ఖాన్, కురాడి శ్రీనివాస్, ఖాలిద్, సదానంద్, ఉస్మాన్, శంకర్ పాల్గొన్నారు.

చార్మినార్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీని తన కార్యాలయంలో బీఆర్ఎస్ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మహ్మద్ అమేర్, లయాక్ అలీ తదితరులు ఉన్నారు.



ఎస్ఎం హుస్సేన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తూ..



హోంమంత్రికి బొకే అందజేస్తున్న సలావుద్దీన్ లోది

## జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ పాత్ర కీలకం

గోల్కొండ: బీఆర్ఎస్ ఇక్కడి రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయం చూరగొనడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ అన్నారు. భారతీయ సేవక్ వారి వాల్ పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలకపాత్ర పోషించడం ఖాయమని అన్నారు. భారతీయ సేవక్ జాతీయ అధ్యక్షుడు ఫయాజుద్దీన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొంతకాలంగా తెలంగాణ సేవక్ పేదలకు అండగా నిలిచిందని అన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిన సందర్భంగా తెలంగాణ సేవక్‌గా మార్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో మహ్మద్ ఇంతియాజ్ ఉద్దీన్ అహ్మద్, అక్బర్ బిన్ మొహసన్, ఎండీ అసద్ ఉద్దీన్ తదితరులున్నారు.



భారతీయ సేవక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్